త్రీఫేజ్ కరెంట్ సక్రమంగా సరఫరా చేయాలి

ఝరాసంగం, ఫిబ్రవరి 13: త్రీఫేజ్ కరెంట్ సక్రమంగా సరఫరా చేయాలని మండలంలోని కుప్పానగర్ రైతులు డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు రైతులు తరలివెళ్లి ఆందోళన చేపట్టారు. వ్యవసాయానికి వేలాపాళా లేకుండా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేయడంతో పంటలకు సాగునీరు అందించలేక పోతున్నామన్నారు. వేలాది రూపాయలు ఖర్చుచేసి సాగుచేసిన పంటలు కండ్ల ముందే ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు మల్లికార్జున్, రవీందర్, మక్సూద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సుకు కృషి

హత్నూర, ఫిబ్రవరి13: కార్మికుల శ్రేయస్సుకు ఐఎన్‌టీయూసీ కృషి చేస్తుందని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎర్ర రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. గురువారం హత్నూర మండలంలోని ఎపిటోరియా యూనిట్ 1,9, హానర్ ల్యాబ్ పరిశ్రమలను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల హెచ్‌ఆర్ మేనేజర్లతో మాట్లాడి పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్, కనీస వేతనం, భద్రతా ప్రమాణాలు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు అండగా తమ సంఘం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బట్టుమారుతి రాజు, కృష్ణ, ప్రజాపతి పాల్గొన్నారు.

నాయకులతో సమావేశం

నిజాంపేట్, ఫిబ్రవరి 13:నిజాంపేట్ మండలంలోని నూతన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సంగ్రం అధ్యక్షతన అన్ని పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ ఎన్నికల నియమావళి ప్రకారం అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. మండలానికి 6 ఎంపీటీసీ స్థానాలు కేటాయించాలని, 15వ తేదీన ఎంపీటీసీలకు సంబంధించిన తుది ఓటరుజాబితా వెలువడుతుందన్నారు. సమావేశంలో నిజాంపేట్ సెక్రెటరీ లక్ష్మణ్, పోమ్యనాయక్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శంకర్ గౌడ్, రాంచందర్ రావు, రాధాకిషన్, రఘుపతిరెడ్డి, సప్తగిరి, నబి, వీరేశం పాల్గొన్నారు.

పరిశ్రమకు నోటీసులు

హత్నూర, ఫిబ్రవరి13: హత్నూర మండలం గుండ్లమాచనూర్ పరిధిలోని కోవాలెంట్ ల్యాబరేటరీస్ పరిశ్రమకు నోటీసులు జారీ చేసినట్లు హత్నూర ఎంపీవో యూసూఫ్ తెలిపారు. పరిశ్రమలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణ పనులపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శితో నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పరిశ్రమలో చేపడుతున్న నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఉన్నా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని నోటీసులో పేర్కొన్నట్లు తెలిపారు.

పచ్చదనం పెంచాలి

కంది, ఫిబ్రవరి 13: నర్సరీల్లో పచ్చదనం పెంచాలని రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఫజియుల్లా అధికారులకు సూచించారు. గురువారం కంది మండలంలోని ఎర్ధనూర్, చేర్యాల్, కాశీపూర్, కలివేముల గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజూ మొక్కలకు నీరు పోయాలని సూచించారు. నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కల రకాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ సీఆర్డీ నర్సింహారావు, అడిషనల్ డీఆర్డీవో బాలరాజు, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

ఎన్నికలపై సమావేశం

కోహీర్, ఫిబ్రవరి13: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన 70 పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి అభ్యంతరాలున్నా తెలపాలని ఎంపీడీవో భారతి కోరారు. గురువారం కోహీర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. 70 పోలింగ్ స్టేషన్లతోపాటు దిగ్వాల్‌లో గతంలో ఒక ఎంపీటీసీ ఉండగా అదనంగా మరో ఎంపీటీసీ స్థానాన్ని పెంచామని వెల్లడించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, బీజేపీ అధ్యక్షుడు వైద్యనాథ్, ఎంఐఎం అధ్యక్షుడు రఫీ, సొసైటీ చైర్మన్ రియాజ్, హర్షద్ అలీ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

కోహీర్, ఫిబ్రవరి 13: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గ్రేసీ, అజీమ్ ప్రేమ్‌జీ సంస్థ ప్రతినిధి కోరి సూచించారు. గురువారం మండలంలోని కవేలి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చిన్నారులకు ఆటపాటలతో పాఠాలను నేర్పించాలన్నారు.

పత్తి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

రాయికోడ్, ఫిబ్రవరి 13: ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను మద్దతుధరకు విక్రయించాలని రైతులు సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకొస్తే సంబంధిత శాఖ అధికారులు కుంటిసాకులు చెబుతూ నానా ఇబ్బందులకు గురిచేయడం చాలా బాధాకరమని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాయికోడ్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ డైరీ ఆవిష్కరణ సమావేశంలో పాల్గొని, పత్తి రైతుల ఐదు రోజుల నుంచి ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకుని నాగ్వార్ గ్రామశివారులో ఉన్న శ్రీ కేతకీ సంగమేశ్వర్ పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని సందర్శించి, రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మాట్లాడుతూ....కొన్ని రోజుల నుంచి పత్తి కొనుగోళ్లు ఆగిపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు చాలా బాధాకరమన్నారు. సుమారు 100 పత్తి వాహనాలు మిల్లు వద్ద నిలిచిపోవడంతో రైతులకు రూ.20 వేల నష్టం వచ్చిందన్నారు. పత్తిని కొనుగోలు చేస్తామంటేనే రైతులు పత్తిని తీసుకొచ్చారని చెప్పారు. రైతులు తెచ్చిన పత్తి రెండు రోజుల్లో కొనకపోతే రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి సాంకేతిక సమస్యలను పక్కనపెట్టి ప్రత్యామ్నాయ పద్ధతిలో పత్తిని కొనుగోలు

నాగ్వార్ శివారులోని కేతకీ సంగమేశ్వర్ పత్తి మిల్లు వద్ద రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ అధికారులకు ఫోన్ చేసి విషయం తెలుసుకున్నారు. రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విఠల్, వరం మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ వీరారెడ్డి, తుకారం కురుమ, ఎంపీపీ మాజీ కోఆప్షన్ మెంబర్ అబెదాలి, మాజీ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంగమేశ్వర్ పాటిల్, అంజి, అనిల్, కిష్టారెడ్డి, రాములు, బస్వరాజ్ పాటిల్, అశోక్, రైతులు ఉన్నారు.

బాలికలకు చేయూత

బాలికలతో మాట్లాడుతున్న అధికారులు

వట్‌పల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని కేరూరులో తల్లి మరణించడంతో అనాథలైన పిల్లలకు ఆదుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. దీంతో స్పందించిన అధికారులు గురువారం గ్రామపెద్దల సమక్షంలో బాలికలకు చేయూతనివ్వడానికి మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ.4 వేలు అందిస్తామని ప్రకటించారు. సంగారెడ్డిలోని బాల సదనంలో ఆశ్రయం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం జిల్లా అధికారి రత్నం, విఠల్, యాదగిరి పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుతో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, ఫిబ్రవరి 13: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణతోపాటు ముఖ్య నాయకులు కలిశారు. అనంతరం జహీరాబాద్ నియోజకవర్గంలో ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పరిస్థితిని, గ్రామల్లో నెలకొన్న సమస్యలను హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, నాయకులు దత్తరెడ్డి, పీజీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై విచారణ

జోగిపేటలోని ప్రైవేట్ పాఠశాలలో విచారణ చేపడుతున్న ఎంఈవో

అందోల్, ఫిబ్రవరి 13: జోగిపేటలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూలు, ప్రైవేట్ పాఠశాలల సంఘానికి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సీఆర్పీ వ్యవహారంపై గురువారం నమస్తేతెలంగాణ పత్రికలో ప్రచురితమైన వసతులు నిల్... ఫీజులు ఫుల్ కథనానికి కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పందించారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారికి పూర్తి విచారణకు ఆదేశించారు. ఆయన ఆదేశాలతో మండల విద్యాధికారి కృష్ణ జోగిపేటలోని ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. ఆయా పాఠశాలలో వసతులు, ఇతరత్రా సౌకర్యాలపై సిబ్బందితో మాట్లాడి ఆరా తీశారు. ప్రైవేట్ సంఘానికి అధ్యక్షుడిగా పని చేస్తున్న సీఆర్పీపై విచారణ చేపట్టారు. ఆయన గురువారం అందుబాటులో లేడని, పూర్తి వివరాలు సేకరించి కలెక్టర్, డీఈవోకు అందజేసి వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంఈవో అన్నారు. గతనెలలో అధ్యక్షుడిగా అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఒక్కటై సీఆర్పీని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ విషయం పత్రికలో సైతం ప్రచురితమైంది.. కానీ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన కొంత మంది అతి తెలివిగా తమ సంఘానికి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకున్నామని...తమ సంఘానికి సీఆర్పీకి ఎలాంటి సంబంధం లేదని నమ్మించే ప్రయత్నం చేశారు.

విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రత్నప్రసాద్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 13: విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్ రత్నప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కేఎల్ యూనివర్సిటీ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రతినిధి శరత్ మాట్లాడుతూ జామ్, ఐఐటీ, ఇతర ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యేటప్పుడు సంబంధిత పరీక్షలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ సునీల్, ప్రవీణ్ మాట్లాడుతూ పోటీ పరీక్షల విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో గణిత విభాగాధిపతి డాక్టర్ సునీత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి సమాజంలో యువత వివిధ నైపుణ్యాలను కలిగి ఉన్నప్పుడే ఆయా రంగాల్లో రాణించగలుగుతారన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి రమేశ్

ఎస్పీ చెన్నూరి రూపేశ్

మాట్లాడుతున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

జహీరాబాద్, ఫిబ్రవరి 13: ఉన్నత లక్ష్యంతో చదివితేనే ఉజ్వల భవిష్యత్తుకు అడుగు పడుతుందని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అన్నారు. గురువారం జహీరాబాద్‌లోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన యువతరంగ్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయినీ మౌనికాయాదవ్ ఆటపాటల మధ్య కళాశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక్క అని, నిర్దేశించిన లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అప్పుడే తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచిపేరు తెచ్చినవారవుతారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్, లెసెన్సులేకుండా వాహనాలు నడుపవద్దని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ హరికుమార్, డైరెక్టర్లు వెంకట్‌రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవితేనే ఉజ్వల భవిష్యత్తు

జోగిపేటలో షూటింగ్ సందడి

అందోల్, ఫిబ్రవరి 13:జోగిపేటలో గురువారం సినిమా షూటింగ్‌లో భాగంగా పలువురు సినీనటులు సందడి చేశారు. ఎస్ఎస్ మూవీ కార్పొరేషన్ బ్యానర్‌లో సత్యవినుకొండ-అనుశ్రీ హీరో హీరోయిన్లుగా రూపొందుతున్న వాషింగ్టన్‌సుందర్ సినిమాలో కొన్ని సీన్లను జోగిపేటతోపాటు డాకూర్ గ్రామంలో చిత్రీకరించారు. దీంతో పరిసర గ్రామాల ప్రజలు షూటింగ్‌ను ఆసక్తిగా తిలకించారు. సత్యవినుకొండ స్వీయ నిర్మాణంలో వెరైటి యాక్షన్, లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక నటుడు జాతిరత్నాలు ఫేం ప్రేమ్‌కుమార్‌తో పాటు జోగిపేట కళాసమితి నటులు ఇందులో భాగంకానున్నారు. చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నదని అందోల్-జోగిపేట ప్రాంతంలో షూటింగ్‌కు అనువైన ప్రదేశాలు ఎన్నో ఉండడంతో ఇక్కడ షూటింగ్ నిర్వహిస్తున్నామని హీరో తెలిపారు. స్థానిక నటుడు పద్మారావు పాల్గొన్నారు.

అందోల్: జోగిపేటలో సినిమా షూటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

జిన్నారం, ఫిబ్రవరి 13: నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక గాంధీనగర్‌లోని న్యూబేతెస్థ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి వద్ద మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి దవాఖాన యాజమాన్యం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఏటా ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో రోగులకు దవాఖాన సిబ్బంది కార్పొరేట్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు వైద్య బృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చంద్రయ్య, పాస్టర్లు శంకర్, జోబాబు, అబ్రహం, దేవదాస్, నర్సింహా, రాజు, కుమార్, విశ్వ, మోజేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పార్కింగ్ అడ్డాగా విద్యుత్ సబ్ స్టేషన్

జిన్నారం, ఫిబ్రవరి 13: గడ్డపోతారం పారిశ్రామికవాడలోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణ ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారింది. కొంతకాలంగా ఇదే తంతు సాగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామికవాడకు వచ్చే ప్రైవేటు కార్లు, వాహనాలు సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో నిత్యం పదుల సంఖ్యలో దర్శనమివ్వడం పరిపాటిగా మారిందంటున్నారు. ఈ వ్యవహారంపై విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు పార్కింగ్ వ్యవహారంపై సరైన చర్యలు తీసుకోవాలని పారిశ్రామికవాడ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దొరికిన దొంగలు

పుల్కల్, ఫిబ్రవరి13: మండలంలో నెలరోజులుగా వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలు ఎట్టకేలకు దొరికారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని పెద్దారెడ్డిపేట, రాయిపాడ్, మంతూర్ గ్రామాల్లో నెలరోజులుగా గుట్టుచప్పుడు కాకుండా చోరీలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన పెద్దారెడ్డిపేట యువకులు చోరీ చేస్తున్న దొంగల కోసం కాపుకాసి గురువారం రాత్రి పట్టుకొని ప్రశ్నించారు. దీంతో వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో చితక బాది పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ విచారణ చేపట్టి దొంగలకు సంబంధించి వివరాలు వెల్లడించారు. వట్‌పల్లి మండలం కేంద్రంలో రెండు బైక్‌లు, అందోల్ మండలం నేరడిగుంటలోని ఒక దుకాణంలో రెండు గ్యాస్ సిలిండర్లు దొంగలించినట్లు విచారణలో తేలిందన్నారు. వరుస చోరీలకు పాల్పడిన దొంగల ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపారు.

ఎండు గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న టాస్క్‌ఫోర్సు అధికారులు

జహీరాబాద్, ఫిబ్రవరి 13:అక్రమంగా ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్సు అధికారులు పట్టుకున్నారు. జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర ఆదేశాల మేరకు జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్సు జహీరాబాద్ పట్టణంలోని ఆల్గోల్ చౌరస్తాలో వాహన తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన సాయిచరణ్, దీపక్ బజాజ్ సీడీ 100 బైక్‌పై 530 గ్రాముల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నారు. వారిని అరెస్టు చేసి, ఎండు గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. ఈ మేరకు జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఎండు గంజాయిని పట్టుకున్న జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్సు ఎక్సైజ్ సీఐ శంకర్, ఎస్ఐలు సందీప్, హనుమంతు, సిబ్బందిని జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ అభినందించారు.

కొరికిన కొంగలు

పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మహిళలు

కార్పొరేటర్‌కు సత్కారం

పటాన్‌చెరు, ఫిబ్రవరి 13: పటాన్‌చెరు డివిజన్‌కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఎన్నికై నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలు ఘనంగా సత్కరించారు. బుధవారం రాత్రి పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ నివాసంలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కార్పొరేటర్‌కు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో నాలుగేండ్లు పూర్తి చేసుకున్నానని తెలిపారు. పటాన్‌చెరు డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు.

మునిపల్లి, ఫిబ్రవరి 13: మండల పరిధిలోని కంకోల్ జిల్లా పరిషత్ ఉర్దు మీడియం విద్యార్థులు పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్ బహమతులు అం దించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

పని ప్రదేశాల్లో లైంగికంగా వేధిస్తే చర్యలు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 13: పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి రమేశ్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జడ్జి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పీవోఎస్‌హెచ్ చట్టం 2013 ప్రకారం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడవద్దని, పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు ఎక్కడ ఇబ్బందులకు గురైన ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ బాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

ఎన్నికలు ఎప్పుడొచ్చినా అప్రమత్తంగా ఉండాలి

కంది, ఫిబ్రవరి 13: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. గురువారం కంది ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ఎన్నికలకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పోలింగ్ సామగ్రి, నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎన్నికల విధులు, సామగ్రి, బ్యాలెట్ బాక్సుల వినియోగం తదితర వాటిపై అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ వేణుగోపాల్, అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డీఎంఅండ్‌హెచ్‌వో, డీఆర్డీవో అధికారులు, సిబ్బంది

ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 13: డీఆర్డీఏ, సెర్ప్‌హెచ్‌డీ కార్యక్రమంలో భాగంగా గురువారం బైపాస్ రోడ్డులోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో పౌష్టికాహారం, ఆరోగ్యం-పరిశుభ్రత అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి గాయత్రీదేవి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పోషకాలు నష్టపోకుండా వంట చేసే పద్ధతులు నేర్చుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. సమాఖ్య సభ్యులు, మహిళా సంఘాల నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారులు జంగారెడ్డి, డీపీఏంలు జయశ్రీ, మల్లేశం, కొమురయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

సిర్గాపూర్, ఫిబ్రవరి 13: ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని ఎంఈవో నాగారం శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం సిర్గాపూర్ హైస్కూల్‌లో బదిలీ ఐన ఎంఈవో శంకర్‌కు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పదేండ్ల పాటు ఇక్కడ పని చేసిన ఎంఈవో శంకర్ ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు పొందారని చెప్పారు. మండలంలోని ఉపాధ్యాయ సంఘాల సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.